

మిరుదొడ్డి: వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షల వెల్లువ

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 2 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను భూంపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బక్కి వెంకటయ్యను తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల (టీపీయూఎస్) సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ బొమ్మ ఎల్లాగౌడ్ కలిసి ఘనంగా సన్మానించారు. వెంకటయ్యను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మద్దెల మల్లేశం, మద్దెల ప్రవీణ్, దార కిషన్, మద్దెల యాదగిరి, దార రమేశ్, దార మహేశ్ తదితరులు ఉన్నారు.

**బక్కి వెంకటయ్యకు సన్మానం..**

తొగుట, అక్టోబర్ 2 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను దుబ్బాకలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలిసి సన్మానించారు. బక్కి వెంకటయ్యను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించిన సీఎం కేసీఆర్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటయ్యను కలిసిన వారిలో గోవర్ధనగిరి సర్పంచ్ ఎల్లం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కనకయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఐలయ్య, రాంబాబు, రాములు, గణేశ్, నరేశ్, బాలేశ్ ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



కుకునూరుపల్లిలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు సద్గుణారవీందర్

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 2 : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా మారిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన బస్వరాజ్ నర్సవ్వకు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కర్రోళ్ల యాదగిరి, భాను, ప్రకాశ్, పల్లె బాబు, నవీన్, మహేశ్, రంజిత్ పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత..**

కుకునూరుపల్లి మండలానికి చెందిన పి.కృష్ణవేణికి మంజూరైన రూ.55 వేలు, పి.నవీన్‌కు రూ.25 వేలు, గాండ్ల కృష్ణకు రూ.55 వేలు, కోంతం బాలవ్వకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణారవీందర్ ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు స్వామి, తూమ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం

రాయపోల్, అక్టోబర్ 2 : వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సద్వగారి యాదవరెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం హైమద్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. గత ఉపఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేసి ప్రజలు మోసపోయారని తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలను రెచ్చగొట్టడం తప్ప.. నియోజకవర్గానికి చేసిందేమీలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

వర్గల్, అక్టోబర్ 2 : మండలంలోని అవుసులోనిపల్లి, వర్గల్‌లో నూతన పంచాయతీ భవనం, డీసీసీ బ్యాంకును నేడు ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు వేలూరి వెంకటరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ బాలమల్లు, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో మండలంలో వందల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్తామన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మహిళా సంఘాలకు రూ.2 కోట్ల రుణాల పంపిణీ



ఎల్కతుర్తి : స్వశక్తి మహిళలకు రూ.2 కోట్ల రుణాలు అందజేస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతోపాటు రూ.37 లక్షలతో ఎల్కతుర్తిలో నిర్మించిన మండల శ్రీశక్తి భవనాన్ని సోమవారం జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశారని, మంజూరు చేసే ఏ పథకమైనా మహిళల పేరునే ఇస్తారని తెలిపారు. కల్యాణలక్ష్మి, గృహలక్ష్మి, న్యూట్రిషన్ కిట్, ఒంటరి మహిళలకు పింఛన్, మహిళా సంఘాలకు రుణాలు తదితర పథకాలన్నీ మహిళలను ఆదుకునేందుకే ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప దార్శనికుడని, ఆయన సారథ్యంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మహిళల దీవెనలు కావాలని, తప్పకుండా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.

**మహిళలకు రుణాల పంపిణీ, శంకుస్థాపనలు..**

మండలంలోని దామెర, కోతులనడుమ, దండేపల్లి, సూరారం గ్రామాల్లో రోడ్డు పనులకు శంకుస్థాపనలతో పాటు ఎల్కతుర్తిలో శ్రీశక్తి భవనాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలపల్లి మీదుగా దామెర వరకు రూ.కోటి 50 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు, దామెర నుంచి సోమదేవరపల్లి వరకు రూ.46 లక్షలతో నిర్మించే రోడ్డు పనులతోపాటు కోతులనడుమ నుంచి వీరనారాయణపూర్ వరకు రూ.63 లక్షలతో బీటీ రోడ్డు రెన్యువల్, దండేపల్లిలో రూ.కోటితో నిర్మించే సీసీ రోడ్లు, సూరారంలో రూ.37 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎల్కతుర్తి రూ.37 లక్షలతో నిర్మించిన శ్రీశక్తి భవనాన్ని ప్రారంభించి, మహిళా సంఘాలకు రూ.2 కోట్ల రుణాలు అందజేశారు ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, రైతుబంధు కో-ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఐకేపీ ఏపీఎం రవీందర్, పీఆర్ ఏఈ ప్రణవ్, సర్పంచులు కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బోయినపల్లి రజిత, చదిరం వసంత, పుట్ట ప్రమీల, కుర్ర సాంబమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వేముల రజినీ, గొర్రె ఆదాం, చెవుల కొమురయ్య, గ్రామైక్య సంఘం మండల అధ్యక్షురాలు స్వర్ణలత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు మహేందర్, పిట్టల మహేందర్, దేవేందర్‌రావు, ప్రతాప్‌రెడ్డి, సూరయ్య, రాజు, శివాజీ, కోమల, వినయ్, శ్రీకాంత్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి, రవీందర్‌రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లాజిస్టిక్ హబ్‌గా మారనున్న గజ్వేల్

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- నేడు రైలు, రింగురోడ్డును ప్రారంభించనున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు





గజ్వేల్ రైల్వేస్టేషన్‌ను సందర్శిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 2 : రైలు, రింగురోడ్డు సౌకర్యం అందుబాటులోకి రావడంతో త్వరలో గజ్వేల్ పట్టణం అతిపెద్ద లాజిస్టిక్ హబ్‌గా మారనున్నదని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట- సికింద్రాబాద్ మార్గంలో రైలు సౌకర్యం ప్రారంభంకానున్న సందర్భంగా సోమవారం గజ్వేల్ రైల్వే స్టేషన్‌ను మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎఫ్‌డీసీ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ నుంచి గజ్వేల్ మీదుగా సిద్దిపేట వరకు రైలు ప్రయాణాన్ని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మంత్రి చేతుల మీదుగా రైల్వే సేవలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గజ్వేల్‌కు రైలు తీసుకొచ్చినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాలు సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాల అభివృద్ధి గురించి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పాటుతోనే సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో భూసేకరణను వేగంగా పూర్తి చేయడంతోపాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైలు ప్రయాణం అందుబాటులోకి వచ్చిందన్నారు. గతేడాది రేక్‌పాయింట్ ప్రారంభం కావడంతో రైలు ద్వారా నేరుగా గజ్వేల్‌కు ఎరువులు రావడంతో సిద్దిపేట, భువనగిరి, కరీంనగర్ ప్రాంతాల రైతులకు తక్కువ సమయంలో అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ప్యాసింజర్ రైలుతో తక్కువ ఖర్చుతో సికింద్రాబాద్, సిద్దిపేటకు ప్రయాణం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో వందలాది పరిశ్రమలు ఏర్పాటు కాగా, భవిష్యత్‌లో మరిన్నీ పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు. దీంతో ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందడంతోపాటు స్థానిక యువతకు ఉద్యోగవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం



గజ్వేల్‌లో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, జర్నలిస్టులు

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 2 : కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు దాస జగదీశ్వర్, కోశాధికారి దాసరి కృష్ణ అన్నారు. సోమవారం జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి గజ్వేల్ నియోజకవర్గ జర్నలిస్టులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ మీడియా రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. జాతీయ మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడిటేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టుకు రైల్వేపాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సురేందర్, సభ్యులు యాదగిరి, శంకర్, బాలచంద్రం, సతీశ్, ఇక్బాల్, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, యాదగిరి, యూసూఫ్, పరమేశ్, శ్రీనివాస్, పరశురామ్ పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి..**

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 2 : జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ సంఘం గౌరవ సలహాదారులు చిలుముల వెంకటేశం, జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు నిమ్మ నర్సింహారెడ్డి, టీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యుడు నర్ర సాయిచందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు వడ్లకొండ శ్రీనివాస్, కుసుంబ శ్రీనివాస్, గొనె రమేశ్, పొలుదాసు బాల్‌రెడ్డి, కాసాని బుచ్చిరెడ్డి, వడ్లకొండ సాగర్, పెద్దంకుల నాగరాజు, సావిలి పురుషోత్తం, కానుగంటి సురేశ్, కృష్ణారెడ్డి, అక్బర్‌పాషా, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

గజ్వేల్, అక్టోబర్ 2 : గజ్వేల్‌లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా నేడు (మంగళవారం) ప్రారంభోత్సవాలు జరుగనున్నాయి. కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. రూ.233 కోట్లతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రింగ్‌రోడ్డు, రూ.99 కోట్లతో చేపట్టిన యూజీడీ, రూ.5 కోట్లతో మోడల్ బస్టాండ్, రూ.2.47 కోట్లతో పత్తి మార్కెట్, రూ.1.90 కోట్లతో పద్మశాలీ భవనం, రూ.27.35 కోట్లతో మాతాశిశు ప్రభుత్వ దవాఖాన, రూ.90 లక్షలతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం, రూ.కోటితో ఆధునీకరించిన రాజీవ్ పార్కు, సెట్విన్ కార్యాలయాలను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. మండల పరిధిలోని బయ్యారంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.